# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 354 పేజీలు - 6 బుధవారం 13 నవంబర్ 2024


## తెలంగాణలో పెరుగుతున్న చలి తీవ్రత

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్12:** తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎకువగా ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. చలికి తోడు భారీ పొగ మంచు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం మెదక్‌లో అత్యల్పంగా 14.8 డిగ్రీల సెల్సియస్, ఆదిలాబాద్‌లో 15.7 డిగ్రీల సెల్సియస్, పటాన్‌చెరులో 16.2, దుండిగల్‌లో 18, నిజామాబాద్‌లో 18.7, రామగుండం, హనుమకొండ, హకీంపేటల్లో 19, హైదరాబాద్‌లో 19.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదుకాగా పగటి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలోనే నమోదవుతున్నట్టు వాతావరణశాఖ తెలిపింది. కొన్నిచోట్ల 32 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ఆస్తమా, ఫ్లూ వంటి వైరస్ వ్యాప్తి ఎకువగా ఉంటుందన్నారు.



- ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్..
- నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే:సీఎం రేవంత్‌రెడ్డి



- యువత ఈ సవాల్‌ను స్వీకరించాలి
- కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

## గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు


**తొలి అక్షరం/దిల్లీ: నవంబర్ 12:** దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ-రేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ దిల్లీ వచ్చారని అన్నారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ దిల్లీ వచ్చారన్నారు. అవినీతి పార్టీ భాజపాను అంతం చేస్తామన్న కేటీఆర్.. ఇప్పుడు ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని సీఎం ప్రశ్నించారు. భాజపా-భారాస చీకటి బంధం బయటపడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.**ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్..** “అమృత్ టెండర్లపై భారాస చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. భారాస హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి” అని రేవంత్ రెడ్డి అన్నారు.**నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే..** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. దాడులు చేసిన వారిని.. చేయించిన వారిని.. ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు భారాస హయాంలో జరిగితే సమర్థిస్తారా? అధికారులపై దాడులను భారాస ఎందుకు ఖండించదు? అని ప్రశ్నించారు. పైగా దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారని, దాడులను ప్రోత్సహించేందుకే పరామర్శలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటే.. భాజపాకి సహకరించినట్లు కాదా? అని సీఎం ప్రశ్నించారు.

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్12:** పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ




## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 12:** తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార

వివరాలు 2లో

## బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

- దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి
- కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
- రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్12:** ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి

వివరాలు 2లో

## రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

- పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి




## విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా రోబోటిక్, కంప్యూటర్, సైన్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఉపయోగించుకోవాలి







## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు

## భోజనం సరిగ్గా పెట్టడం లేదని రోడ్డెక్కిన విద్యార్థులు

**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్, నవంబర్ 12:** నాగర్‌కర్నూల్ వెల్దండ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థులు రోడ్డెక్కారు. హాస్టల్‌లో భోజనం సరిగ్గా పెట్టడం లేదని, కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం శ్రీశైలం ప్రధాన రహదారిపై బైఠాయించారు. కలెక్టర్ రావాలంటూ, హాస్టల్ వార్డెన్‌ను తొలగించాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ధర్నాతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను బుజ్జగించే ప్రయత్నం చేశారు.

## వాకింగ్ చేస్తుండగా న్యాయవాదిపై దాడి

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 12:** ఖైరతాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన న్యాయవాదిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడు. మొబైల్ లాక్కొని పారిపోయాడు. వివరాల్లో వెళ్తే.. న్యాయవాది కల్యాణ్ ఎప్పటిలాగే మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా గుర్తు తెలియని దుండగులు అతడిపై కత్తితో దాడి చేశారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. వారి నుంచి రక్షించుకునే క్రమంలో కల్యాణ్ చేతికి గాయమైంది. చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానాలో జాయిన్ అయ్యారు. కల్యాణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, దాడికి పాల్పడింది. సెల్‌ఫోన్స్ దొంగలించే ముఠా అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్12:** ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో వాదనలు పూర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన కేసుపై డివిజన్ బెంచ్ ముందు వాదనలు ముగిసాయి. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. మంగళవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరుపు న్యాయవాది తన వాదనలను కొనసాగించారు. పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయాల్సిందిగా తన వాదనలను వినిపించారు. దీంతో ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. విచారణ ముగిస్తున్నట్లు ప్రకటించిన సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు



**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల, నవంబర్ 12:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుట్లలో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీని ముట్టడించిన బీఆర్ఎస్వీ నాయకులు..



**తొలి అక్షరం/నిర్మల్ :నవంబర్ 12:** ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్యపై కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాసర ట్రిపుల్ ఐటీ మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్వీ నాయకులు నిరసన చేపట్టారు. విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలని, వీటిపై అధికారులతో మాట్లాడాలని, లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ (18) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది.

# విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా రోబోటిక్, కంప్యూటర్, సైన్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఉపయోగించుకోవాలి

- హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాలకు కోటేక్ మహేంద్ర సహకారంతో 25 లక్షలతో ఆడిటోరియం
- విద్యార్థులు చదువులతో పాటు సాంకేతిక రంగాలు, క్రీడలు , సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండాలి
- సిద్దిపేట జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో హుస్నాబాద్ నియోజకవర్గ మండలాల్లోనీ ప్రభుత్వ పాఠశాలలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలి
- 14 నుండి డిసెంబర్ వరకు హుస్నాబాద్ స్టేడియంలో ఉచిత యోగా క్లాస్‌లు: మంత్రి పొన్నం ప్రభాకర్





**తొలి అక్షరం/సిద్దిపేట: 12:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర ,సాంకేతిక రంగాల్లో రాణించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలునిచ్చారు. హుస్నాబాద్ ప్రభుత్వ బాయ్స్ , గర్ల్స్ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్,ఇంగ్లీష్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ , పాఠశాల మొబైల్ యాప్ లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హుస్నాబాద్ ప్రభుత్వ బాయ్స్ అండ్ గర్ల్స్ పాఠశాలలో సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి చొరవతో రోబోటిక్ ల్యాబ్ సోహం అకాడమి , కంప్యూటర్ ల్యాబ్ నిర్మాన్ సంస్థ , సైన్స్ ల్యాబ్ ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే ల్యాబ్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు.రోబోటిక్ ల్యాబ్ లో మిని రోబో లు ,సెన్సార్ లతో తయారు చేసిన అధునాతన పరికరాలను మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు.సైన్స్ ల్యాబ్ లో పెరిస్కోప్ ,డిజిటల్ మైక్రో స్కోప్ , డ్రోన్ , టెలిస్కోప్ , న్యూటన్ క్రడల్ , మోటార్ డేయాన్స్టేషన్ ,మానవ శరీరంలో ఉండే అవయవాలు , హైడ్రో టర్బన్స్ తదితర 75 రకాల యాక్టివిటీస్ పరిశీలించారు.Nirman.org సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ , డిజిటల్ బోర్డ్స్, సీసీ కెమెరాలు మొత్తం 20 కంప్యూటర్ లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు కంప్యూటర్ లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు భాషా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ఆటలు ఆడిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.హుస్నాబాద్ బాయ్స్ పాఠశాల నుండిజాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆశ్వద్‌ను అభినందించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్ లో పెరుగుతున్న సాంకేతికత నేపథ్యంలో సైన్స్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మేము ఏ రంగంలో తక్కువ కాదనిచదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని స్కూల్ లలో సైన్స్ ,కంప్యూటర్ ,రోబోటిక్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.సిద్దిపేట లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఉంటుందని కంపిటీషన్ లో హుస్నాబాద్ నుండి ప్రతి స్కూల్ పాల్గొనాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రైజ్ లు అన్నీ హుస్నాబాద్ నియోజకవర్గ సిద్దిపేట జిల్లాలో ఉన్న 3 మండలాల స్కూల్ లు ముందుండాలని తెలిపారు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను మోటివేట్ చేయాలన్నారు. తల్లిదండ్రులు Zphs హుస్నాబాద్ పేరు మీద యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని పాఠశాల కార్యక్రమాలు తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాల కు కొటెక్ మహేంద్ర సంస్థ వారి సహకారంతో 25 లక్షల తో త్వరలోనే ఆడిటోరియం నిర్మిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్ లో మీకు కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత తనదని ,మంచిగా శ్రమ పడి సాంకేతిక విద్య నిరంతర అభ్యసనం , క్రీడలు ,సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుడాలని సూచించారు.14 వ తేది నుండి డిసెంబర్ వరకు ఉదయం ,సాయంత్రం స్టేడియంలో ఉచిత యోగ క్లాస్ లు ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ లను ఉపయోగించుకొని అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ కొత్తగా ప్రారంబించిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ లను ఉపయోగించుకోని భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని సూచించారు.మొబైల్ యాప్ ద్వారా టీచర్స్ , పేరెంట్స్ విద్యరుల స్టడీస్ పై నేరుగా అబ్జర్వ్ చేయగలరని తెలిపారు. విద్యార్థులు నేర్చుకోవడం కమ్యునికేషన్ స్కిల్స్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అభివృద్ధి చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలర్లు ,ఆర్డీవో , ఎంఈవో ,మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో , నిర్మన్ సంస్థ ప్రతినిధి ఉషకర్ , ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణా రెడ్డి , సోహం అకాడమి ప్రతినిధులు ,ఇతర ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021–22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.మేం ఢిల్లీకి వస్తే మీకె ఒదుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతా నన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

## బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించు కోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

- పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్12:** రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పు తున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు

**● అధిష్టానం అన్ని గమనిస్తూనే ఉంటుంది ● సమయాన్ని, సందర్భాన్ని బట్టి మాత్రమే అధిష్టానం స్పందిస్తుంది ● పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది ● 6 గ్యారంటీలు సమర్థవంతంగా అమలుపరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ● రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడతా ● మీడియాతో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 12:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుంద ని, కాంగ్రెస్ పార్టీ గురించి అధిష్టానం ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుందని, పార్టీ అభివృద్ధి కోసం పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి అధిష్టానం ఎప్పుడు గమనిస్తూనే ఉంటుందని, సమయాన్ని, సందర్భాన్ని బట్టి అధిష్టానం స్పందిస్తుందని, నూతనంగా ఎన్నికైన మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల ప్రతాప్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు, పార్టీ అభివృద్ధి కోసం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, తగిన పదవులు ఇచ్చి సత్కరిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అత్యంత వేగంగా 6 గ్యారంటీలను సమర్ధవంతంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలుపరుస్తున్నారని తెలిపారు, అధికారంలోకి వచ్చి రాగానే రైతుల పక్షపాతి అయిన సీఎం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్తును అమలుపరిచారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని, 2 లక్షల రుణమాఫీ చేశారని ఈ సందర్భంగా తెలిపారు, అదేవిధంగా రానున్న అతి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారని, ఉచిత గ్యాస్ సౌకర్యం ఇస్తున్నారని, ఇంకా అనేక రకాల పథకాలు అమలుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతున్నట్లు సత్యనారాయణ తెలిపారు, వచ్చే ఏడాది జనవరిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్టపడి పని చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యంగా పౌరసరఫరాల, గృహ నిర్మాణ శాఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాపై పెట్టిన బాధ్యతను, చిత్తశుద్ధితో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పని చేస్తానని ఎర్రగడ్డ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల ప్రతాప్ హామీ ఇచ్చారు,

## లింగమూర్తి కూతురు వివాహానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆహ్వానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 12 :** పెద్దవంగర మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి లింగమూర్తి కుమార్తె వివాహం నవంబర్ 17వ తారీకు ఆదివారం రోజున పెద్దవంగర శ్రీ సాయి గార్డెన్ నందు జరుగు వివాహానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి పెళ్లి శుభలేక ఇచ్చి పెళ్లికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంకెపెల్లి రవీందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, తోటకూరి శ్రీనివాస్, ఒరిగంటి సతీష్, ఆవుల మహేష్, బత్తుల నరేష్,తదితరులు పాల్గొన్నారు

# పని భారం వత్తిడిలో ఉపాధ్యాయులు..!!

**● సమగ్ర కుటుంబ సర్వే చేసే ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి ● ఎంపిడిఓ బాలరాజుకు వినతి ● ఎన్యూమరేటర్ల సంఖ్య, సర్వే గడువును పెంచాలి: టిపిటిఎఫ్ మండలం అధ్యక్షులు యాకయ్య**

**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 11:**పని భారం వత్తిడిలో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని ,తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఓ బాలరాజుకు వినతి పత్రం అందజేశారు.మంగళ వారం స్థానిక ఎంపిడీఓకు సమగ్ర కుటుంబ సర్వే చేసే సమయంలో ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికై ఎంపీడీవో నెల్లి కుదురుకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వై. యాకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఒక్కొక్క ఎన్యూమరేటర్ 150 కుటుంబాలు సర్వే చేయాలి అని ప్రకటించినప్పటికీ వాస్తవ రూపంలో ఆ సంఖ్య 180 నుండీ 200 కి పైగా చేరింది. ఒక ఉపాధ్యాయుడు ఇన్ని కుటుంబాల వివరాలను సేకరించడం అంటే కష్టసాధ్యమైన విషయంమని పైగా ఈనెల 18 వరకే గడువు అని అధికారులు ఒత్తిడి తేవడం కూడా ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేస్తుందని అన్నారు. ఉదయం పూట పాఠశాలలో ఉండి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సర్వే చేయాల్సిన సమయం అని ప్రభుత్వం నిర్దేశించిందని, సర్వే వివరాలు నింపడానికి ఒక కుటుంబానికి సుమారుగా 40 నిమిషాల సమయం పడుతుందని, అంటే ఇచ్చిన ఈ నాలుగు గంటల వ్యవధిలో కేవలం 5 లేదా 6 కుటుంబాలను మాత్రమే సర్వే చేయగలమనీ వివరించారు. ఈ లెక్క ప్రకారం సర్వే పూర్తి చేయాలంటే సుమారు 40 రోజుల సమయం పడుతుందని, ఎన్యూమరేటర్ల సంఖ్య పెంచినట్లయితే ఉపాధ్యాయులపై పని భారం తగ్గడంతో పాటుగా సర్వే కూడా వేగంగా పూర్తి అవుతుందని వివరించారు. అనంతరం టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నెల్లి కుదురు మండలంలో గల గ్రామాలలో వ్యవసాయ, కూలీ ఆధారిత కుటుంబాలే ఎక్కువ ఉన్నవని, సర్వే సమయంలో వాళ్లు ఎవరు ఇంటిలో అందుబాటులో లేకపోవడం వల్ల ఈ సర్వే ఇంకా జాప్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే, సర్వే



సమగ్రంగా పూర్తి కావాలంటే తక్షణమే అధికారులు అదనపు ఎన్యుమరేటర్ లను నియమించాలని, సర్వే గడువు తేదీని కూడా పెంచాలని కోరారు. అంతేకాకుండా ఆన్లైన్ సమయంలో కూడా. ఉపాధ్యాయులను వినియోగించుకుంటామనడం కూడా సరికాదని, దీనివల్ల విద్యా బోధనకు ఆటంకం కలుగుతుందని, ఇప్పటికే విద్యార్థులు ఈ సర్వే వల్ల ఎంతో నష్టపోతున్నారు అని ఇంకా కూడా నష్టం కలిగించే ప్రయత్నం చేయొద్దని అధికారులకు విన్నవించారు. పద్మావతి, వెంకన్న పాల్గొన్నారు.

## కలెక్టర్ పై దాడికి నల్లా బ్యాడ్జీలతో నిరసన..

**● కలెక్టర్‌కే రక్షణ లేకపోతే మాకేలా..**
**● తహసీల్దార్ కొడి చింతల రాజు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్ 12:** జిల్లా కలెక్టర్ కే రక్షణ లేకపోతే మాకేల రక్షణ అంటూ నెల్లికుదురు మండల రెవెన్యూ ఉద్యోగులు తాసిల్దార్ రాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా లో భూ సేకరణకు కొరకు రైతులతో సమావేశానికి వచ్చిన జిల్లా కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ..ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ, ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయబ్ తహసీల్దార్ తరంగిణి , గిర్దావర్ అబ్దుల్ రెహమాన్, సీనియర్ సహాయకులు కోటేశ్వర్ రాజు మండల సర్వేయర్ భాషామియా ప్రసన్న రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ, పోలీస్ సిబ్బందిని బెదిరించి ఇసుక ట్రాక్టర్ తరలించిన ఓనర్ అనిల్‌పై కేసు నమోదు: ఎస్ఐ యం.సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట, నవంబర్ 12:** కౌసల్యాదేవి పల్లి అకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని కౌసల్యదేవిపల్లి గ్రామ ప్రజలు స్థానిక తహసీల్దార్ కి ఫోన్ చేసి చెప్పగా తహసీల్దార్ తన సిబ్బంది అయినా విఆర్ఏ లను మరియు పోలీస్ సిబ్బందితో ఆకేరు వాగుకు పంపగా అక్కడ రెండు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా నింపుకొని బయటకు వస్తుండడంతో వాటిని పట్టుకొని స్టేషన్కు తీసుకువస్తుండంగా మార్గమధ్యంలో ఒక ఇసుక ట్రాక్టర్ ఓనర్ మరియు డ్రైవర్ లు కలిసి వీఆర్ఏకు ఎదురుపడి ఎలా తీసుకెళ్తారో నేను చూస్తాను అని బెదిరించి దౌర్జన్యంగా తన ఇసుక ట్రాక్టర్‌ను తీసుకొని వెళ్ళడు దౌర్జన్యంగా తీసుకుపోయిన ఇసంపెల్లి అనిల్ గ్రామం బొజ్జన్నపేట పై స్థానిక రెవెన్యూ అధికారి ఫిర్యాదు ఇవ్వగా మంగళవారం ఇసుక ట్రాక్టర్ ఓనర్ పై ఇసంపల్లి అనిల్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ సురేష్ తెలిపారు.మండలంలోని ఆఖరి వాగులో అక్రమ ంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక తహసిల్దార్ నాగరాజు ఎస్సై సురేష్ తెలి పారుఎవరైనా ఇసుక అక్రమ నడిపిస్తే మాకు సమాచారం ఇవ్వాలని స్థానికులను అధికారులు కోరారు

## మహిళల భద్రతే షీటీం లక్ష్యం: జిల్లా ఎస్పీ కిరణ్

**తొలి అక్షరం/భూపాలపల్లి:** మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం షి టీం, పోస్టర్లను ఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విధ్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని, ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, మహిళలు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 87126 58162 కు కాల్ చేయాలన్నారు. ఇన్స్పెక్టర్ రమేష్, షీటీం ఎస్ఐ ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, మహిళా పీసీ, శిరీష కానిస్టేబుల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



## కార్మికులను వేధింపుల గురిచేస్తున్న ఆర్టీసీ....

**● ఆసిఫాబాద్ డిఎం విశ్వనాథ్‌ను ఉద్యోగం నుంచి తొలగించి,క్రిమినల్ కేసు నమోదు చేయాలి: ఏఐటీయూసీ డిమాండ్....**

**తొలి అక్షరం/ఆసిఫాబాద్:** కుమురం భీం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో కార్మికులను వేధింపులకు భయభ్రాంతులకు గురిచేస్తున్న డిఎం విశ్వనాథ్ పై క్రిమినల్ కేసులు పెట్టి ఉద్యోగం నుంచి వెంటనే తొలగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి దివాకర్ డిమాండ్ చేశారు మంగళవారం రోజున ఆశీర్వాద్ డిపోలో పర్యటించి కార్మికులను కలిసి వారి బాధలను విని అనంతరం ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథ్ డిఎం అయినప్పటి నుంచి ఆసిఫాబాద్ డిపోలో అవినీతి అక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు పల్లె వెలుగు బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులపై సూపర్ ఎక్స్ప్రెస్ బస్ చార్జీలు వసూలు చేస్తున్నాడని,ఇలాంటి అక్రమాలకు పాల్పడిన అతనిపై ఆర్ఎం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు, కార్మికులు తప్పు చేశారని ఆరోపణలు వస్తే క్షణాల్లో వారిపై చర్యలు తీసుకునే అధికారులు ఇలాంటి లంచగొండి అధికారిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం చాలా బాధాకరమైన అన్నారు రోజురోజుకీ విశ్వనాథ్ ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో ఆర్టీసీ డిపోను భారీ ఎత్తున ముట్టడిస్తున్న అన్నారు. టిమ్ము డ్రైవర్ ప్రెస్ మీట్ మూడు రోజులమాస్టర్లను రెండు రోజుల మాస్టారు కుదించి డ్యూటీ చేయాలని ఒత్తిడ చేస్తున్నారని,అలాగే మిగతా కండక్టర్ డ్రైవర్లను మరియు గ్యారేజ్ సిబ్బందిని దుర్భాషలాడుతూ బెదిరిస్తూహింసిస్తున్న డి ఎంవిశ్వనాథం దీనిపైన ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నారు ఒకవేళ ఇదే విధానాన్ని కొనసాగించినట్లయితే ఆందోళన కార్యక్రమాలు ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం..




## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో దుర్గా కాటన్ జిన్నింగ్ మిల్లులో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు దళారు వ్యవస్థ నుండి కాపాడందుకే సి సి ఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.సీసీఐ వారు కానీ మరి ఎవరైనా రైతులకు నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్, మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయకుమార్, నరసింహస్వామి, మరియు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండ మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యశాల కార్యక్రమం

తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్12: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల పర్వం కార్యక్రమం మండల అధ్యక్షుడు నాయిని అశోక్ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా కార్యదర్శి ఎలక్షన్ కమిటీ సహ ఇన్చార్జిరాధాకృష్ణ, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు మండల ఎన్నికల ఇన్చార్జి బానోతు వీరన్న, పార్లమెంటు కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్, మండల సభ్యత్వ ఇన్చార్జి దామచర్ల రామారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఇచ్చిన ఆదేశానుసారం నెక్కొండ మండల కేంద్రంలో వర్క్ షాప్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కావున ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో



చానా కష్టపడి విజయవంతం చేసినారు క్రియాశీల సభ్యత్వానికి కూడా మీ సహకారాన్ని అందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖలలో నర్సంపేట నియోజకవర్గానికి ఏనలేనీ గుర్తింపు వచ్చింది.పార్లమెంటు ఎన్నికలలో పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటు బ్యాంకులోమనం ముందంజలో ఉన్నందుకు రాష్ట్ర పార్టీ ప్రశంసలు అందించింది అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాలో రెండవ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నామని అన్నారు ఇలాగే కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ కష్టపడి రేపు జరిగే స్థానిక ఎలక్షన్లలో కూడా ప్రజాప్రతినిధులుగా గెలిచి నర్సంపేటకు మంచి గుర్తింపును తీసుకొస్తారని ఆశిస్తున్నాను అని ప్రతి ఒక్కరిని కోరినారు ఇంకా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి లక్ష్మయ్య, పింగిలి మోహన్ రెడ్డి ,గడ్డల సతీష్,రాంపల్లి గోపాల్, అంబాల రాంగోపాల్,మల్లయ్య ,జై ప్రకాష్,లావుడియా శ్రీనివాస్, కొయ్యడ అనిల్కుమార్ గౌడ్, సూత్రపు శ్రీనివాస్, భరతం రాజు,సూరిపల్లి శ్రీనివాస్,రాములు రాకం రాజేందర్, మల్లం మల్లేష్, ప్రసాద్, వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూర్ మండలం ఆత్మీయ సమ్మేళనం

- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి
- కార్యకర్తలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కృషి చేయండి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి







తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో/తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 12: కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన తొర్రూర్ మండలం ఆత్మీయ సమ్మేళన కి కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తోపాటు బ్లాక్ మరియు మండల అధ్యక్షులు అదేవిధంగా వివిధ గ్రామాల నుండి విచ్చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకులు పాల్గొన్నారు.అనంతరం పాలకుర్తి యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం, ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి, అందుకు గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించండి, పార్టీ బలోపేతానికి కృషి చేయండి పాలకుర్తి నియోజకవర్గం లో యూత్ కు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని పక్క నియోజకవర్గాలో ఉన్న నాయకులు చెప్తున్నారు,ఆ విషాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థుల గెలుపులో మీ పాత్ర చాలా కీలకంగా మారాలని తెలియపరుస్తున్నాను..కాంగ్రెస్ పార్టీ కోసం మీరు చేస్తున్న త్యాగాలు చూపిస్తున్న ఆదరణ ఇలాగే కొనసాగించాలని.. రాబోయే పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపిన విధంగా విజయడాంక మోగించి, తొర్రూర్ మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికున వలె నిలబడాలని, ఏ కష్టం వచ్చిన మీ వెంట మేము ఉంటామని,కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని తెలియపరుస్తున్నాను..అదే విధంగా గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం లో నాయకత్వం దిశ నిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా..అదేవిధంగా ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కులగనణ ఎట్టకేలకు రాష్ట్రంలో ప్రారంభమైంది కులగనణ అనేది బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యలతో కూడిన అంశం.ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణనపై ఖచ్చితమైన హామీ ఇచ్చారు కులగనన చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా పెట్టి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చారు, కులగనన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది 85 వేల మంది ఉద్యోగస్తులతో 06 తేదీ నుంచి కులగననకు రంగంలోకి దిగింది, కులగనను దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తెలంగాణ కులగనణ ఉండాలని అన్ని రకాల చర్యలు చేపట్టాం.ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల కుట్రను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి, అలాగే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని స్థాయిలలో నాయకులు కులగనణ సర్వేలకు పూర్తిగా సహకారం అందించాలి, అటు ప్రజలలో చైతన్యం చేయడంతో పాటు రాజకీయ కుట్రలను తిప్పికొడుతూ కులగరణ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి..నవంబర్ 5వ తేదీన హైదరాబాద్ గాంధీయన్ నాలెడ్జ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మన రాహుల్ గాంధీ చెప్పిన అంశాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలి..గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గౌరవ క్యాబినెట్ మంత్రుల ఆమోదంతో ప్రతిష్టాత్మకమైన తీసుకున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ ఎన్యుమలెటర్స్ తో మీరు కూడా వెళ్లి ప్రజలకు అవగాహన అందిస్తూ, ఎటువంటి సందేహాలు సమస్యలు ఉన్న నివృత్తి చేసి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని విజ్ఞప్తి..నవంబర్ 06 తారీకు నుండి ఇంటింటికి సమగ్ర కులగనణ హౌస్ లిస్టింగ్ మరియు సర్వే చేయడం ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల మంచి కోసం తీసుకున్న ఈ కార్యక్రమంలో మీరు ప్రతి గ్రామంలో కార్యకర్తలు పాల్గొనేలా చేయాలని ఆదేశిస్తూ.. అలాగే మీకు ఏదైనా డౌట్స్ ఉంటే అడిగి తెలుసుకోండి..అదేవిధంగా నవంబర్ 20వ తారీకు దాకా జరిగే ఈ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుకుంటూ ధన్యవాదములు..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు మండల ముఖ్యనాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు..


# "నిందితులను కఠినంగా శిక్షించాలి"

- కలెక్టర్ ,రెవెన్యూ సిబ్బంది పై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నాం...
- ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలి: ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్



తొలి అక్షరం/పెద్దపల్లి: నవంబర్ 12: రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు.అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించా లని అన్నారు. ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిసున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ట్రెస్సా జిల్లా కమిటీ తరపున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఏరియా మహాసభలను విజయవంతం చేయండి



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి వెంకన్న మాట్లాడుతూ సిపిఎం మహాసభలను 17 /11/ 2024 వరంగల్ జిల్లాలో నెక్కొండ, చెన్నారావుపేట, మరియు పర్వతగిరి మూడు మండలాలు కలిపి ఏరియాలో సిపిఎం మహాసభలు నిర్వహిస్తున్నాం మూడు మండలాల నుండి 300 మంది ప్రతినిధులు పాల్గొంటారు.స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభ వేదిక అవుతుంది. రైతులు కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అలానే పంటకు కనీసం మద్దతు ధరలు మరియు భవిష్యత్ పోరాటాల కొరకు కర్తవ్యాలన రూపొందించి తీర్మానాలు చేయడం జరుగుతుందని సి పి ఎం వెంకన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇవ్వడం కాదు, అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చాడు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు ఆరుగురు అరెస్ట్






తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 12: పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఆరుగురితో పాటు మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులు రు.2350 స్వాధీ నం చేసుకున్నారు. ఈ సంఘటన పిండిప్రోలు గ్రామ శివారులో పప్పులు ఉపేందర్ నర్సరీ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పిండిప్రో లు గ్రామానికి చెందిన కొందరు పేకాట ఆడుతు న్నారనే పక్కా సమాచారంతో తిరుమలాయపాలెం పోలీసులు మెరుపు దాడు లు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురితో పాటు మూ డు సెల్ ఫోన్లు, మూడు బైకులు రు.2350 ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నెక్కొండలో సామాజిక, ఆర్థిక, కుల గణన కార్యక్రమం



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ అమీన్ పేట, అప్పలరావుపేట, వెంకటాపురం, మరియు తోపనపల్లి గ్రామా లలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వే పనిని పరిశీలనకు వచ్చినటువంటి జిల్లా నోడల్ అధికారి సీఈఓ జెడ్ పి పి . జి రామ్ రెడ్డి , అదేవిధంగా సిపిఓ గోవింద రాజన్ , ఎంపీడీవో వి ప్రవీణ్ కుమార్, ఏఈ పి, ఆర్ రాజ్ కుమార్, ఏఎస్ఓ హనుమంతు కుల గనన సర్వే ఎమ్మినేటర్లు గ్రామవివిధ కుటుంబాల ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడం జరిగింది.

## జిపి కార్మికుల సమస్యలపై తమ్మినేని వీరభద్రంకు వినతి

తొలి అక్షరం/గార్ల, నవంబర్ 12 :గ్రామ పంచాయతీ కార్మికుల కు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించే విధంగా, కార్మికుల సమస్యల ను ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కారించే విధంగా కృషి చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు నెల నెల వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.51వ, జీవో ను సవరించి,60వ, జీవో ప్రకారం వేతనాలు ఇచ్చే విధంగా, 2వ, పిఆర్సి పరిధిలో కి కార్మికుల ను తీసుకోవాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్ళాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాస్, దస్తాగిరి,జి పి కార్మికులు ఉన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల సరళిని పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్ బృందం...



తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 12 : మహారాష్ట్ర శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు , తెలంగాణ పౌరసఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్, రంగినేనీ పవన్ కుమార్(ఆదిలాబాద్)హైదరాబాద్ నుండి తన వెంట మరో ఇద్దరు సీనియర్ జర్నలిస్టులతో కలిసి రెండు రోజుల పాటు పర్యటించారు.గురుద్వారాను దర్శించుకున్నారు. అనంతరం పూజారులు ఆశీర్వచనం అందించారు.మరట్వాడా, విదర్భ ప్రాంతాల్లోని పలు శాసనసభ నియోజకవర్గాల్లో ఉన్న గ్రామాలను సందర్శించి ఎన్నికల ప్రక్రియ గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాందేడ్, కిణ్వట్,బోఖార్,నాయిగౌన్,ముఖేడ్ ప్రాంతాల్లో (విద్యావేత్తలు, న్యాయవాదులు, ఇంజనీర్లు) రాజకీయ విశ్లేషకుల ను కలిసి మహారాష్ట్ర ఎన్నికల సరళి గురించి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే హరీష్ చాలెంజ్, ఏ చర్చ కైనా ఎక్కడికైనా మాట్లాడడానికి సిద్ధమా..?



తొలి అక్షరం/రాజన్న,నవంబర్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూరేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారునిన్న రేవంత్ రెడ్డి ప్రజలు ఏమి కోల్పోలేదని అన్నాడు.. పైగా ఎంతో పొందారని మాట్లాడుతున్నాడు తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.. ఏం పొందారో మీరు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా?వ్యవసాయ రంగం మీద మాట్లాడదామా? సంక్షేమ రంగం మీద మాట్లాడదామా? విద్యుత్ సరఫరా మీద మాట్లాడదామా? సాగునీటి రంగంపై మాట్లాడుదామా? త్రాగునీటిపై మాట్లాడుదామా? విద్యాశాఖ పై మాట్లాడుదామా? ఆరోగ్యశాఖ పై మాట్లాడుదామా? అప్పులపై మాట్లాడుదామా?ఏ టాపిక్ పై మాట్లాడుదామో చెప్పండి నేను చర్చకు సిద్ధం..ఎక్కడ మాట్లాడుదామో.. ఎప్పుడు మాట్లాడుదామో చెప్పు.

# జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనులకు 5లక్షలు మంజూరు

**అడిగిన వెంటనే స్పందించిన సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్‌లు..**



తొలి అక్షరం/మహబూబాబాద్,12: కేంద్రంలో గత ప్రభుత్వపాలనాకాలంలో 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ కాలనీలో విద్యుదీకరణ పనులు జరగకపోవడంతో జర్నలిస్ట్ లు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు వివరించిన జర్నలిస్ట్ లు ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్ట్ ల విజ్ఞప్తి పై తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన నిధులు నుండి రూ.5లక్షలు మంజూరు చేస్తానని, భవిష్యత్ అవసరాలను బట్టి మళ్ళీ కూడా సహాయం చేస్తానని మాట ఇచ్చారు.జర్నలిస్ట్ ల విజ్ఞప్తి ని పరిశీలించి రూ.5లక్షల నిధులు విడుదల చేసిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్ కు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిర్రగోని ఉదయధీర్, ప్రధానకార్యదర్శి జిల్లెలమూడి మురళీమోహన్, కోశాధికారి జంపాల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న కురవి ఎస్సై గండ్రాతి సతీష్...

- 8 నెలల క్రితం తప్పిపోయిన మహిళ ను పట్టుకున్న కురవి ఎస్సై
- కుటుంబీకులు,గ్రామస్తులు ఎస్సై పట్ల పలువురు అభినందనల వెల్లువ...

తొలి అక్షరం/కురవి,నవంబర్ 12 : కురవి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామ నివాసి రేఖ సమ్మక్క మహబూబాబాద్ రైలు ఎక్కి ఎప్పుడో 8 నెలల క్రితం తప్పిపోయింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో మరాదాబాద్ రైల్వే స్టేషన్ హోం లో ఉన్నదని తెలుసుకున్న కురవి ఎస్సై అక్కడ ఉన్న జడ్జి తో, మరాదాబాద్ రైల్వే పోలీసుల తో మాట్లాడి గత ఆరు నెలల క్రితం మహిళ మిస్సింగ్ కేసు గురించి వివరించి కురవి ఎస్సై గండ్రాతి సతీష్ చాకచక్యంగా ఆ మహిళ ను గత ఐదు రోజుల నుంచి తన సొంత ఖర్చులతో తిరుగుతూ చివరికి అయ్యగారి పల్లి లో గ్రామస్తుల సమక్షంలో, వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తదుపరి నిత్యవసర సరుకులు నెల రోజులకు సరిపడా సరుకులు అందజేయడం జరిగింది.తదుపరి ఆనంద పరవశంతో, కుటుంబసభ్యులు,గ్రామస్తులు సంతోషపడ్డారు.కురవి ఎస్సై గండ్రాతి సతీష్ ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ధన్యావాదాలు తెలిపారు.మహిళ కానిస్టేబుల్ అనిత,హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్, పోలీసులు ఉన్నారు.





# రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలి: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



తొలి అక్షరం/మొగుళ్లపల్లి,నవంబర్ 12: భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి. మండల పరిధిలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ఇసిపేట పీఏసీఎస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్‌లో గన్ని సంచులు పరిశీలించారు. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఓ వాలియా నాయక్, తహశీల్దార్ సునీత పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పుస్తకాలు చదివి అల్లాహ్ కృప పొందండి

- మీసొత్తు మీపరం పుస్తకాన్ని ఆవిష్కరించిన ముస్లిం జేపీసీ జిల్లా అధ్యక్షుడు అబూ బకర్ ఖాలీద్






తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 12: ఆప్ కీ అమానత్ ఆప్ సేవా మే" పుస్తకాన్ని, "రహమత్ లీల్ ఆలామిన్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితానికి సంబంధించిన మచ్చుకు కొన్ని ఉదాహరణలు" పుస్తకాన్ని ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూ బకర్ బిన్ షేక్ సాలెహ్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం మదర్సా అరబియా హిఫ్జ్ అల్-ఖురాన్ రేకుర్తి కరీంనగర్ నుండి 10,000 పుస్తకాలు ఇప్పటి వరకు ప్రచురించబడి పంపిణీ చేశామని ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు. ఈ పుస్తకాలు ముస్లిమేతర సోదరుల పంపిణీ కోసం ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రేకుర్తి హిఫ్జుల్ ఖురాన్ మదర్సా నుంచి తెలుగు భాషలో అనేక పుస్తకాలు వెలువడ్డాయని, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాల్లో వేలాది పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఇందులో ఇస్లాం యొక్క ప్రాథమిక సాహిత్యం, మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర యొక్క నాలుగు పుస్తకాలు, ఇస్లాం వ్యతిరేకులు అయిన ఖాదియనీ వర్గం వ్యతిరేక పుస్తకాలు ఉన్నాయన్నారు. ఈ రెండు పుస్తకాలను ముద్రిస్తే ఒకలక్ష రూపాయలు ఇంకా ప్రెస్‌కు చెల్లించలేదని, పూర్తి మొత్తం మిగిలి ఉందని ముఫ్తీ ఘియాస్ మొహియుద్దీన్ చెప్పారు. పుస్తకాల ప్రచురణ కోసం దాతలు ముందుకు రావాలని, ఈ పుస్తకానికి సంబంధించిన డబ్బును తన తల్లిదండ్రుల స్మారకార్థం ప్రతిఫలంగా చెల్లించేలా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు మౌలానా ఆజాద్ చిత్రపటం బహుకరణ

తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 12 : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని ముస్లిం గ్రాడ్యుయేట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎంజిఎ) ఎస్ఆర్ఆర్ కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్‌కు మౌలానా ఆజాద్ చిత్ర పటాన్ని బహూకరించారు. నాలుగు రోజులుగా జరుగుతున్న జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఈ రోజు ఎస్ఆర్ఆర్ కళాశాల, టెమ్రిస్ బాయ్స్ 2 హాస్టల్, శాతవాహన విశ్వవిద్యాలయం మరియు కారా?నగడ్డలోని సైన్స్ వింగ్ కళాశాల సందర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మహ్మద్ ముస్తఫా అలీ అన్సారీ, కోశాధికారి మక్బూల్ హుస్సేన్, సభ్యుడు మహ్మద్ అలీ ఖలీద్, అబ్దుల్ బారీ, మహ్మద్ అబ్దుల్ జమీల్, డాక్టర్. అహద్, చార్టర్డ్ అకౌంటెంట్ నదీమ్, నిసార్ అహ్మద్, లాయెక్ అలీ వార్సీ, లాయెక్ అలీ వార్సీ, వంటి ప్రముఖ ఎంజిఎ సభ్యులు ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు.ఇతర విశిష్ట వ్యక్తులు. ఎంజిఎ యొక్క విజయవంతమైన కార్యక్రమాలలో ఒకటిగా ఈవెం ట్‌ను గుర్తించడం ద్వారా ప్రతినిధి బృందానికి ప్రతి ప్రదేశంలో ఘన స్వాగతం లభించింది. ప్రతినిధి బృందంలోని సభ్యులందరికీ మరియు యాక్టివ్ కంట్రిబ్యూటర్లకు హృదయపూర్వక ధన్యవాద శుభాకాంక్షలని ముహమ్మద్ అల్తాఫ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి, ముస్లిం గ్రాడ్యుయేట్ అసోసియేషన్ తెలిపారు.




# అత్యంత ప్రతిభ కనబరిచిన వర్ధిని సేన

**- రింగులో శివంగిలా విరుచుకుపడ్డది**



తొలి అక్షరం/టేకుమట్ల, నవంబర్ 12: టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామంలో గల పల్లె తల్లి ఒడిలో పుట్టి పట్టణాల దారి పట్టి పథకాలు సాధించ పరదేశపు ప్రత్యర్థులను ఓడించి దేశ గౌరవమే ధ్యేయమని 35 దేశాల ఎఫ్ ఎస్ కె ఏ అంతర్జాతీయ ( వరల్డ్ కప్ ) కరాటే టోర్నమెంట్ గోవా లో ఈ నెల 7 నుండి 11 తేదీలలో జరిగిన 14 సంవత్సరాల బాలికల విభాగాలలో కటలో సిల్వర్ మరియు కుమితే లో బ్రౌన్స్ పోరాడి మెడల్స్ సాధించి ఆడ పిల్లలంటే లేడీ పిల్లలు కాదు అనుకుంటే ఏదైనా సాధించే ఆదిపరాశక్తిగల వారని ధైర్య సాహసాలు ఎవరి సొత్తు కాదని ఆడ పిల్లలు అన్ని రంగాలలో రాణించగలరని వర్ధిని సేన. శాస్త్రాల D/o సరిత తిరుపతి. శాస్త్రాల పెద్దంపల్లి గ్రామం టేకుమట్ల మండలం జయశంకర్ భూపాలపల్లి డిస్ట్రిక్ట్ చిన్నారి నిరూపించి మళ్ళీ 2025 లో పోర్చుగల్ దేశానికి సెలెక్ట్ అవ్వడం అభినందనీయం మరియు మనకు మనదేశానికి గర్వకారణం అని నాయకులు ప్రజలు గర్వపడుతున్నారు

# చిట్యాలలో సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ



తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 12 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జడల్ పేట నైన్ పాక గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని గమనించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి. తాసిల్దార్ హేమ. ఎంపీడీవో జయశ్రీ. ఎంపీఓ రామకృష్ణ. ఆర్ ఐ రాజు తదితరులు ఉన్నారు.

# గుంతలుగా మారిన రోడ్డు భయభ్రాంతులకు గురవుతున్న వాహనదారులు



తొలి అక్షరం/రామడుగు, 12: రామడుగు మండలలోని వెలిచాల బైపాస్ రోడ్డు బాగుచేయాలని R& B అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి . రోడ్ మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినందున లోడ్ తో వెళుతున్న లారీల డ్రైవర్లు బయభ్రాంతులకు గురి కావడం ప్రత్యంక్షంగా చూసినందున ప్రమా దాలు జరగక ముందే అధికారులు బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం..

**- మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొన్న మంత్రి**



**తొలి అక్షరం/వరంగల్,నవంబర్ 12 :** లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ, సంబంధిత శాఖల అధికారు లతో కలసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లను పరిశీలించి, రైతులు, వ్యాపారులు, విక్రయ దారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో తాను శాసన సభ్యులుగా ఉన్నప్పుడు నిరుపేదలకు, అర్హులకు ఆదుకోవాలని ఉద్దేశంతో మాడల్ మార్కెట్ కు శంకుస్థాపన చేసి పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.గత రాజకీయ నాయకుల ప్రాబల్యంతో అనర్హులు బినామీ పేర్ల మీద దుకాణాలు కేటాయించుకొని విక్రయదారుల నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ దందా నిర్వహిస్తున్నారని తెలిపారు. దుకాణాల కేటాయింపులో అవగాతవకలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని, ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ నిర్వహించి అనర్హులకు ఖచ్చితంగా తొలగించి లైసెన్స్ లో ఉన్న వారిని, నిజమైన అర్హులకు మాత్రమే పారదర్శకంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కూరగాయల మార్కెట్ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుటకు గాను ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని, అందులో పార్కింగ్, వర్మీ కంపోస్ట్, సోలార్ ఎనర్జీ, అంతర్గత రహదారులు, డ్రైనేజ్, వాహనాల రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు.వర్షాకాలంలో కొనుగోలుదారులకు, విక్రయెతలకు తడవకుండా ఇబ్బందులు కలగకుండా పెద్ద షెడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికంగా ఉన్న దుకాణ కిరాయిలను తగ్గించాలని మంత్రికి విక్రయదారులు విజ్ఞప్తి చేయగా వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని ఫోన్ లో సంప్రదించగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందుకు సుముఖత వ్యక్తం చేస్తూ ప్రతిపాదనలు పంపాల్సిందిగా మంత్రి సురేఖను కోరారు. ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ లో కూరగాయలు. పూల, పండ్ల మార్కెట్ కు వినియోగించు కుంటామని, నాన్ వెజ్ మార్కెట్ కొరకు సమీపంలోని స్థలంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మార్కెట్లో ఉన్న క్లాక్ టవర్, కార్యాలయ భవనాన్ని తొలగించడం జరగదని అన్నారు. మార్కెట్లో నిర్మిస్తున్న కొత్త భవనాన్ని ఫంక్షన్ హాల్ గా వినియోగించుకోవాలన్నారు. మర్రిచెట్టు వద్ద ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. విఘ్నేశ్వరుడు, మైసమ్మ తల్లి విగ్రహాల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి నిర్మాణ ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కొనుగోలుదారుల వాహనాలను మార్కెట్లోకి అనుమతించ కూడదన్నారు. త్వరలో అవుట్సోర్సింగ్ ద్వారా మార్కెట్ లో త్వరలో పారిశుధ్య కార్మికులను, వాచ్మేన్ లను నియమిస్తామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వెండింగ్ మిషన్ ని ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీపురం లో 24 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించి, అదేవిధంగా ఆధునిక హంగులతో నిర్మిస్తున్న వరంగల్ టిజి ఆర్టిసి బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శివనగర్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, నూతన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి నిర్మల, రెవెన్యూ మార్కెటింగ్ జి డబ్ల్యు ఎం సి పోలీస్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలోని అసమానతలను తొలగించడమే సర్వే లక్ష్యం

**• కులగణన సర్వేలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి • కులగణన సర్వేను స్వయంగా పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**





**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 12 :** రాష్ట్రంలో ఉన్న వివిధ అసమానతలను తొలగించడంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎంతో దోహదపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం కనకదుర్గ కాలనీతో పాటు పలు కాలనీల్లో పర్యటించి కుల గణన సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఎన్యుమరేటర్లకు 53 అంశాలకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించాలన్నారు. ప్రతీ ఒక్కరు తమ వివరాలు అధికారులకు అందించి సహకరించాలన్నారు. సర్వేను పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని అధికారు లకు సూచించారు. సంక్షేమ పథకాల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి మేలు చేసేందుకే ఈ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ వల్ల సంక్షేమ పథకాలకు ఎలాంటి కోత పడదని ఎంపి స్పష్టం చేశారు. సర్వేలో సేకరించిన సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఆ సమాచారాన్ని మరొకరకంగా ఉపయోగించ బడదని భరోసా ఇచ్చారు. సర్వే ప్రక్రియ యొక్క ప్రధాన ఉద్దేశ్యం కులాల జనాభా వివరాలను సేకరించడం, అలాగే రాష్ట్రంలో ఉన్న వివిధ అసమానతలను తొలగించడం అని వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు భయంతోనే సర్వేను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలా అవసరం కోసం, రాజకీయం కోసం చేసిన సకల జనుల సర్వే కాదని గుర్తు చేశారు. కేటీఆర్కు జైలు భయం పట్టుకుందని, అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. తప్పు చేసిన వారి జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్ ఇంటింటికీ తిరుగుతుంటే కొంతమంది దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది అహంకారపూరితమైన చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం ఎక్కడ ఆధార్, పాన్ కార్డు అడగడం లేదని, ఇష్టమైతేనే వివరాలు చెప్పొచ్చని, కులం చెప్పడం ఇష్టం లేకపోతే 999 ఆప్షన్ ఉందని, ప్రభుత్వ జీవో 18 ప్రకారం సర్వేకు వస్తున్న ఎన్యూమరేటర్ల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టం తన పని తను చేసుకోపోతుందని హెచ్చరించారు. ఇది బలవంతమైన సర్వే కాదని, బ్రతుకులు మార్చే సర్వే అని అన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి....

**● పేకాట ఆడుతున్న 09 ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ● పరారిలో మరో (02) ఇద్దరు**

**తొలి అక్షరం/గోదావరిఖని:నవంబర్ 12 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తులను మరియు 71,690/- రూపాయల నగదు, 09 మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోయినారు.**పట్టుబడిన వారి వివరాలు** గాండ్ల సంపత్ 35సం",గుర్రాల తిరుపతి 47సం,బీరుక సమ్మయ్య 46సం,బీరుకా రమేష్, 38సం,మహమ్మద్ రఫి 44సం,కాశిరెడ్డి నరసింహులు, 43సం,తోడేటి రమేష్ 35 సం,తోడేటి శ్రావణ్.31సం,పరారిలో ఉన్న వారు..ఉదర తిరుపతి. 34సం,కోనాటి సత్యనారాయణ 32సం, పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, నాలుగు బైక్ లు, సెల్ ఫోన్లు మరియు పెక ముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.



# బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 12 :** స్థానిక సంస్థలల్లో 42 శాతం రిజర్వేషన్, బీసీల కుల గణన వంటి అంశాల అమలులో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల బృందం బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుని మంగళవారం రోజున హైదరాబాద్ లో కలిశారు. మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్కమిషన్ చైర్మన్‌ను కలిశారు. కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. సమగ్ర సర్వేను స్వాగతిస్తూనే అందులోని కొన్ని ప్రశ్నలు అభ్యంతర కరంగా ఉన్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేలా చూడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. బడ్జెట్లో అత్యధిక నిధులు బీసీల అభివృ ద్ధి కార్యక్రమాలకు కేటాయించేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు అయ్యాయి అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడ ంలో విఫలమైందని ఆరోపిస్తూ పథకాల అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు. మహాత్మ జ్యోతిరావు బాపులే విదేశీవిద్యా నిధిఅందక విద్యార్థులుఇబ్బందిపడుతున్నవిషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఐదవ తేదీన భారతీయ జనతా పార్టీ పాదయాత్ర విజయవంతం చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/రామడుగు, నవంబర్12:** రామడుగు మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డిఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరు అయి మాట్లాడారు.వారు మాట్లాడుతూ ప్రతి బూత్ లో రెండు వందలకు పైగా సభ్యత్వాలునమోదుచేయాలని,పూర్తి కానీ బూత్ లలో రెండు రోజుల్లో పూర్తి చేయాలని వారు ఆదేశించారు. అలాగే క్రియ శిలా సభ్యత్వానికి అర్హులైన ప్రతి ఒక్కరు క్రియ శిలా సభ్యత్వానికి నమోదు చేసుకొని మండల,జిల్లా పార్టీకి రసీదు పంపించాలని వారు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, దానిపై ప్రజా సేకరణ అభిప్రాయం లో భాగంగా డిసెంబర్ ఒకటో తేదీ నుండి ఐదవ తేదీ వరకు జరిగే నియోజకవర్గ పాదయాత్ర ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిఉప్పురాంకిషన్,మండల ప్రధాన కార్యదర్శి పోచం పెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షుడు అంబటి నర్సింగరావు, కారుపాకల అంజిబాబు, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, మండల కార్యదర్శి గుంట అశోక్,మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,కో కన్వీనర్ మూల వంశీ,సీనియర్ నాయకులు జిట్టవేని అంజి బాబు,కట్ట రవీందర్,జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఉకంటి మహేందర్ రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్,మునిగంటి శ్రీనివాస్ చారి,బుర్ర శ్రీధర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయిల్ ఫామ్ నర్సరీని సందర్శించిన అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 12:** సిద్ధిపేట దగ్గరలోని రాంగనాయక సాగర్ ప్రాజెక్ట్ దగ్గర వున్న ఆయిల్ ఫాం నర్సరీ ని చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి తో కలిసి సందర్శించి, నర్సరీ మొక్కలను పరిశీంచారు. అనంతరం అధికారులతో చైర్మన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తరణ పెంచాలని సూచించారు. నర్సరీ పెంపకం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

